PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 03-06-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 271 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు నోటిఫికేషన్



ఏపీ సహా 10 రాష్ట్రాల్లోని రాజ్యసభ స్థానాలకు, మూడు రాష్ట్రాల శాసన మండలి స్థానాల కు ఈసీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ స్థానాలతో పాటు పదవీకాలం ముగియకుండానే ఖాళీయైన మూడుస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో మొత్తం 27 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచి ఈ నెల 8వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. బిహార్‌లోని తొమ్మిది రాష్ట్ర శాసన మండలి స్థానాలకు ఎన్నికలు జరగనుండగా ఒక స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు.

## 30 ఏళ్లలో తొలిసారి.. 'టెర్రర్ ఫ్రీ మంత్'గా మే



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో ఒక్క ఉగ్రవాద సంబంధిత హత్య గానీ, దాడి గానీ జరగని నెలగా 'మే 2026'ను అధికారులు గుర్తించారు. గత 30 ఏళ్లలో ఎలాంటి ఉగ్ర చర్యలు జరగని మాసం అంటూ లేదని ఏదీ లేదని, తొలిసారి ఈ మే నెలలో ఒక్క దాడి కూడా జరగలేదని వారు పేర్కొన్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లో కేవలం 12 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదయ్యాయి. అయితే, వీటిలో సామాన్య పౌరులెవరూ చనిపోలేదు. అత్యధికంగా 2000 సంవత్సరం మే నెలలో 288, 2001 మేలో 300 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదయ్యాయి.
2001లో జమ్మూ కశ్మీర్ లోని పలు ప్రాంతాల్లో దాదాపు ప్రతిరోజూ ఉగ్ర ఘటనల్లో పౌరులు, ఉగ్రవాదులు, భద్రతా సిబ్బంది మరణించేవారు. రోజులు గడుస్తున్న కొద్దీ మరణాల తీవ్రత క్రమంగా తగ్గుతున్నప్పటికీ హింసాత్మక ఘటనలు మాత్రం కొనసాగుతునే ఉండేవి. 2002లో మేలో ఉగ్రవాద సంబంధిత హత్యల సంఖ్య -288గా ఉండగా.. పేజి 2లో ▶

## స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు అవాస్తవం: అజయ్ జైన్

- డీఎస్సీలో 431 పోస్టులు స్పోర్ట్స్ కోటాకు
- 3,600 మంది దరఖాస్తులు
- 382 మంది మెరిట్ ఆధారంగా ఎంపిక
- 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయి
- ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకమని స్పష్టం
- అన్ని ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడి
- స్పోర్ట్స్ కోటా ఎంపికలు సక్రమంగానే జరిగాయని ప్రకటన




2లో

## ఎన్నో పోరాటాల ఫలితమే విశాఖ రైల్వే జోన్:

- ఎన్నో పోరాటాల ఫలితమే రైల్వే జోన్
- లక్షలాది ప్రయాణికులకు ప్రయోజనం
- రైల్వే అభివృద్ధితో ఉత్తరాంధ్ర అభివృద్ధి
- పార్లమెంట్‌లో నిరంతరం పోరాటం చేశా
- ఇచ్ఛాపురం స్టేషన్‌కు రూ.12 కోట్ల అభివృద్ధి
- బ్రిడ్జి సమస్యకు త్వరలో పరిష్కారం




2లో



## వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి



వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ?ఇటీవల ఝార్ఖండ్‌లో పర్యటించిన భట్టి విక్రమార్క.. అక్కడి సీఎం హేమంత్ సోరెన్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు. పార్టీ వ్యవహారాలకు సంబంధించి ఓ నివేదికను రూపొందించారు. ఆ నివేదికను తాజాగా కేసీ వేణుగోపాల్‌కు అందజేశారు.

## డఫాబెట్.. బెట్టింగ్ కేసులో 11 మందిని అరెస్టు చేసిన సీఐడీ



మిగతాది 2లో

హైదరాబాద్: ఆర్థిక నష్టం కలిగిస్తూ, యువత ఆత్మహత్యలకు కారణం అవుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై తెలంగాణ సీఐడీ ప్రత్యేక దృష్టి సారించింది. వీటిపై ఇప్పటికే సిట్ ఏర్పాటు చేసిన సీఐడీ.. ఓ కేసు దర్యాప్తులో భాగంగా అంతర్జాతీయ బెట్టింగ్ రాకెట్‌ను ఛేదించింది. బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 'డఫాబెట్' వేదికగా మోసాలకు పాల్పడుతున్న 11 మందిని సీఐడీ అధికారులు అరెస్టు చేశారు.

## లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలా?: పవన్



- పరిశ్రమలు పన్నులు తప్పనిసరిగా చెల్లించాలి: పవన్
- పంచాయతీ పన్ను బకాయిలపై ఆగ్రహం
- ఆంధ్రా పేపర్ మిల్స్‌కు రూ.19 కోట్లు బకాయిలు
- విద్యాసంస్థల వద్ద కూడా భారీ బకాయిలు
- పన్నులు వసూలైతే రూ.5,400 కోట్ల ఆదాయం
- రాజకీయ ఒత్తిళ్లకు లొంగొద్దు
- ప్రత్యేక డ్రైవ్‌తో పన్నుల వసూళ్లు
- సీఎంతో, మంత్రివర్గంతో చర్చిస్తా: పవన్

అమరావతి: పరిశ్రమలు, ప్రైవేటు విద్యా సంస్థలు సరిగా పన్నులు చెల్లించకపోవడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ అధికారులతో గ్రామపంచాయతీలకు రావాల్సిన పన్నులపై పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. లాభాలు సంపాదించే పరిశ్రమలు పంచాయతీలకు పన్నులు చెల్లించకపోతే ఎలా? అని అసహనం వ్యక్తం చేశారు.
"గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటి?. ఆంధ్రా పేపర్ మిల్స్ రూ.19 కోట్లు బకాయిలు పెట్టింది. విద్యాసంస్థలకు సంబంధించి కూడా భారీగా బకాయిలు ఉన్నాయి. రాష్ట్రంలో పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయి. పేదలు, కులవృత్తులవారు, చిరుద్యోగులు కూడా పన్నులు చెల్లిస్తున్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పన్నులు కట్టని విషయం ప్రజలకు తెలియదు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పన్ను వసూళ్ల విషయంలో ముందుకెళ్లాలి. సీఎంతోపాటు మంత్రివర్గంతోనూ నేను మాట్లాడతా. పల్స్ సర్వే తరహాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్ను వసూళ్ల కార్యాచరణ చేపట్టాలి"అని అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## మహారాష్ట్ర సీఎంతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ..

**పెట్టుబడులు, విద్యావిధానాలపై చర్చ**

- విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కోరిన లోకేశ్
- ఏఐ హబ్‌గా వైజాగ్ ఎదుగుతోందని వెల్లడి



మిగతాది 2లో

- మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌తో లోకేశ్ భేటీ
- పెట్టుబడులు, విద్యా సంస్కరణలపై చర్చ
- స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు వివరించిన లోకేశ్
- మహారాష్ట్ర ఉత్తమ విధానాలపై ఆరా
- ఎయిర్‌ట్రంక్ సీఈవోతో సమావేశం

## ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసీఆర్‌కు మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదు




మిగతాది 2లో

హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం పౌరుల హక్కులను హరించిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వ్యక్తుల కుటుంబాల్లోకి తొంగిచూసి, బెదిరించి లొంగదీసుకోవాలని చూశారని మండిపడ్డారు.

## కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణే ఉత్తమమైంది: టీజీపీఎస్సీ ఛైర్మన్



మిగతాది 2లో

హైదరాబాద్: తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదని, టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేసేవారు ఎప్పుడూ ఉంటారని అన్నారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు.

# సంపాదకీయం

## చాయిస్ ఈజ్ యువర్స్ మిస్టర్ జగన్‌రెడ్డి!

తమ కుటుంబంలో జరిగిన మూడు మరణాలను ప్రస్తావించడం ద్వారా మళ్లీ సానుభూతి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారేమో తెలియదుగానీ తమ కుటుంబ రక్త చరిత్రను ఆయనే బయటపెట్టుకున్నారు. రాజారెడ్డి (వైఎస్ తండ్రి) ఎలాంటి వారు? ఎన్ని నేరాలు చేశారు? వంటి విషయాలను తాను సీఎం అయ్యాక ప్రజలు మరచిపోయేలా రాజశేఖరరెడ్డి చేయగలిగారు.
పోయినోళ్లందరూ మంచోళ్లని సర్దుకుపోయే ఉదారవాదం మన నైజం కాబట్టే మరణానంతరం వైఎస్ 'మహానేతగా' మారిపోయారు. నిజానికి రాజారెడ్డి కంటే వైఎస్సే 'డేంజరస్' అని సీమకు చెందిన, మరీ ముఖ్యంగా కడపకు చెందిన ఆయన ప్రత్యర్థులు గజగజ వణుకుతూ వారికి ఎదురైన భయానక అనుభవాలను చెబుతుంటారు.
వైఎస్ మరణాన్ని కొంతకాలం, వివేకానంద రెడ్డి హత్యను మరికొంత కాలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి తాను తులసి మొక్కను అని చెప్పుకోవడాన్ని మించిన జోక్ మరేమి ఉంటుంది?
మనం మంచివాళ్లం అవునా కాదా అన్నది ముందుగా మన కుటుంబ సభ్యులే సర్టిఫికెట్ ఇవ్వాలి. జగన్ ఉత్తమ మానవుడు అని వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి కదా?
నిజానికి వైఎస్ కుటుంబానికి ప్రారంభంలో ఆస్తిపాస్తులు పెద్దగా లేవు. రాజారెడ్డి తండ్రి వెంకటరెడ్డి చాలా చిన్న రైతు. రాజారెడ్డి ఫ్యాక్షన్ మార్గాన్ని ఎంచుకున్న తర్వాత వైఎస్ కుటుంబానికి ఆస్తులు సమకూరడం మొదలైంది. వైఎస్ సీఎం అయ్యాక జగన్ విన్యాసాలు చూశాం. ఈ దేశ చరిత్రలోనే ఎవరూ నిర్మించలేని విధంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. పేర్ల పార్థసారథి రెడ్డి చెబుతున్నట్టుగా రాజారెడ్డి కుటుంబం రక్తపు కూడు తిని పెరిగిందన్న మాట!
జగన్ గురువారం విలేకరుల సమావేశంలో నా పేరు కూడా ప్రస్తావించారు. పేరు ప్రస్తావనకే పరిమితం కాకుండా అమరావతిలో ప్లాట్ల కేటాయింపులో నా కుమారుడు, కుమార్తె అనుచిత లబ్ధి పొందినట్టుగా ఆరోపణలు చేశారు.
..నువ్వు ఆరోపణ చేయడం- నేను సమాధానం చెప్పడం కాదు గానీ, ఒక పని చేద్దాం! ప్లాట్ల కేటాయింపులో అధికారులను నేను గానీ, మా సిబ్బంది గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసినట్టుగా జగన్ అండ్ కో రుజువు చేస్తే సదరు ప్లాట్లను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా ఇచ్చేస్తాం. జగన్ అండ్ కో మాత్రమే కాదు ఇతరులు ఎవరైనా మేం అనుచిత లబ్ధి పొందినట్టు రుజువు చేసినా సదరు ప్లాట్లను వారికి ఉచితంగా ఇచ్చేస్తాం. మేం తప్పు చేసినట్టు లేదా అయాచిత ప్రయోజనం పొందినట్టు రుజువు చేస్తే సదరు ప్లాట్లను జగన్‌కి ఇవ్వడానికి కూడా మేము సిద్ధం.తాను చేసిన ఆరోపణలపై జగన్‌కు నమ్మకం ఉంటే ఈ సవాలును స్వీకరించాలి. లేదంటే, మానవ జాతి పరిణామ క్రమంలోనే జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరని మేం భావించాల్సి ఉంటుంది.ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు. మానవ జాతిలో తనను మించిన ఉత్తమ పురుషుడు మరొకరు లేరని భ్రమిస్తున్న ఆయన, తనను వ్యతిరేకించే వారందరూ అవినీతిపరులని, హంతకులని చిత్రించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.
అయితే ఉగాది పంచాంగ శ్రవణంలో ఆయన పిలిపించుకున్న పండితుడు ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పినట్టుగానే జగన్‌రెడ్డి గురువారంనాడు విలేకరుల సమావేశంలో చేసిన విన్యాసాలు ఆయనకే ఎదురు తగిలాయి. తన తాత రాజారెడ్డి హత్య, తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదాలను ప్రస్తావించడం ద్వారా జనం మరచిపోయిన విషయాలను ఆయన గుర్తుచేశారు. తమ కుటుంబంలో జరిగిన హత్యలతో పాటు కొన్ని దశాబ్దాలుగా తెలుగునాట జరిగిన అనేక హత్యల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పే ప్రయత్నం చేయడం ద్వారా 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అనే సామెతను గుర్తుచేశారు. నిజానికి జగన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డి గురించి ఈ తరానికి తెలియదు. ఆయనను ఎవరు.. ఎందుకు హత్య చేశారో కూడా తెలియదు. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన రాజశేఖరరెడ్డిని మహా నేతగా భావిస్తున్న ఈ తరం వారికి ఆయనకు కూడా ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న సంగతి తెలియదు. ఇప్పుడు పాత విషయాలను ప్రస్తావించడం ద్వారా తండ్రీ తాతల నేపథ్యం గురించి ఈ తరం వారు తెలుసుకొనే పరిస్థితిని జగన్‌రెడ్డి కల్పించారు. వైసీపీ అంటే గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలి కాలంలో తరచుగా చురకలంటిస్తున్నారు. దీంతో జగన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి హత్యా రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, తాను మంచోడు కనుకే తాత రాజారెడ్డిని చంపినవాళ్లు ప్రశాంతంగా బతకగలుగుతున్నారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే రాజారెడ్డి వర్గీయులు చేసిన హత్యాయత్నం నుంచి ప్రాణాలతో బయటపడి ఆ తర్వాత తన వర్గీయులతో రాజారెడ్డిని చంపించిన పేర్ల పార్థసారథిరెడ్డి అప్పుడేం జరిగిందో కుండబద్దలు కొట్టారు.మొదట రాజారెడ్డి వర్గీయులు తనపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని, ఆ సందర్భంగా తన శరీరంపై 26 కత్తిపోట్లు పడ్డాయని, తాను చనిపోయాననుకొని వదిలి వెళ్లిపోయారని ఆయన వివరించారు. అనంతరం తన వర్గీయులు రాజారెడ్డిపై దాడి చేసి చంపారని ఆయన జరిగింది జరిగినట్టుగా చెప్పుకొచ్చారు. వైఎస్ కుటుంబం వల్ల తన కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని కూడా ఆయన ఏకరువు పెట్టారు. పార్థసారథిరెడ్డిపై జరిగిన హత్యాయత్నం, ఆ తర్వాత జరిగిన రాజారెడ్డి హత్య ఫ్యాక్షన్ రాజకీయాలలో భాగమే! దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఇవి జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. ఇప్పుడు నేను అంత మంచివాడిని, ఇంత మంచివాడిని అని చెప్పుకొంటున్న జగన్మోహన్‌రెడ్డి అప్పట్లో తన తాత రాజారెడ్డిపై దాడి చేసిన వారిని చంపాలనుకున్నారు. ఈ విషయాన్ని వైఎస్ రాజశేఖరరెడ్డి స్వయంగా అప్పటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అందరూ కాకాగా పిలుచుకొనే దివంగత వెంకటస్వామి వద్ద ప్రస్తావించారు. 'మా నాన్నను చంపినవాళ్లను చంపుతానని మా వాడు కత్తి పట్టుకొని తిరుగుతున్నాడు. జరగరానిది జరిగితే నా రాజకీయ జీవితం దెబ్బతింటుంది. ఏదైనా సలహా ఇవ్వండి' అని కాకాను రాజశేఖరరెడ్డి అప్పట్లో కోరారు. ఈ విషయాన్ని దివంగత వెంకటస్వామి ఓ సందర్భంలో నా వద్ద ప్రస్తావించారు. 'నీ కొడుకుని పులివెందుల పరిసరాల్లో ఉండనివ్వొద్దు' అని తాను రాజశేఖరరెడ్డికి సూచించినట్టు కాకా తెలిపారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి ఇప్పుడు చెప్పుకొంటున్నట్టుగా అంత మంచోడు కాదని స్పష్టమవుతోంది. తండ్రి రాజశేఖరరెడ్డి అడ్డుపడి ఉండకపోతే జగన్‌రెడ్డి చేతులకు కూడా రక్తం అంటి ఉండేదన్నమాట! కత్తి చేతబట్టినవాడు ఆ కత్తికే బలవుతాడు అని అంటారు. అప్పట్లో రెండు వర్గాలకు నాయకత్వం వహించిన రాజారెడ్డి, పార్థసారథిరెడ్డి ఫ్యాక్షన్ దాడులు జరిపించారు. రాజారెడ్డి మరణించగా, పార్థసారథిరెడ్డి ప్రాణాలు దక్కించుకున్నారు. ఇదంతా గతం. నిజానికి గురువారంనాడు ఏబీఎన్ డిబేట్‌లో పార్థసారథిరెడ్డి పాల్గొనే వరకు ఆయనే రాజారెడ్డిని చంపిన వారికి నాయకుడు అని ఈ తరానికి తెలియదు. రాజారెడ్డి హత్యా రాజకీయాలు చేసేవారన్న విషయం కూడా తెలియదు. ఇప్పుడు జగన్‌రెడ్డి పుణ్యమా అని వైఎస్ కుటుంబ నేర చరిత్ర గురించి తెలుసుకొనే అవకాశం ఈ తరానికి లభించింది. 2019--2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలైన 'రాజారెడ్డి రాజ్యాంగం' అంటే ఏమిటో ఇప్పుడు జనబాహుళ్యానికి మరింతగా అర్థమవుతోంది.

**పాపాలే.. శాపాలై!**

తన తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంపై ఇప్పటికీ అనుమానాలు ఉన్నాయని జగన్‌రెడ్డి తాజాగా చెప్పడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో హైలెట్! ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి తన తండ్రి రాజశేఖరరెడ్డి మరణంపై అనుమానాలు ఉన్నాయని ఒక్కసారి కూడా చెప్పలేదు. నాటి సంఘటనపై విచారణ జరిపించే ఆలోచనా చేయలేదు. రాజశేఖరరెడ్డి మరణం వల్ల ప్రజల్లో పెల్లుబికిన సానుభూతిని తన రాజకీయ పరమపద సోపానానికి వాడుకున్న జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే అన్నీ మరచిపోయారు.

## డఫాబెట్.. బెట్టింగ్ కేసులో 11 మందిని అరెస్టు చేసిన సీఐడీ

మొదటిపేజీ తరువాయి
కరీంనగర్‌కి చెందిన ఓ బాధితుడు డఫాబెట్‌లో దాదాపు రూ.10లక్షలు మోసపోయిన కేసులో దర్యాప్తు ప్రారంభించిన సీఐడీ.. న్యూ ఢిల్లీ, గుజరాత్, పంజాబ్‌కు బృందాలను పంపి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో ఒక అఫ్గానిస్థాన్ దేశస్థుడు సహా 11 మందిని అరెస్ట్ చేశారు. వీరంతా బెట్టింగ్ నిర్వాహకులని సీఐడీ చీఫ్ చారు సిన్హా తెలిపారు. నిందితుల నుంచి 3 కార్లు, 8 ల్యాప్‌టాప్‌లు, 26 మొబైల్స్, 5 పాస్‌పోర్టులు, రూ.3.21లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై ఏపీ, గుజరాత్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణలో 225 కేసులు ఉన్నట్లు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసీఆర్‌కు మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదు

మొదటిపేజీ తరువాయి
ప్రజల వ్యక్తిగత గోప్యతను హరించిన కేసీఆర్‌కు మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. "కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే లక్షల మంది ఫోన్లపై నిఘా పెడతారు. ప్రజల ఫోన్లపై నిఘా పెట్టి ఎవరెవరు ఓటు వేయలేదో తెలుసుకొని వేధిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఫోన్ ట్యాపింగ్ రాక్షసక్రీడలో ఎంతోమంది బలైపోయారు. వ్యవస్థీకృతంగా క్రూరమైన నేరం చేసిన వాళ్లు మళ్లీ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారు. జడ్జీలు, జర్నలిస్టులు, నటులు, రాజకీయ నేతలు ఇలా అన్ని వర్గాల ఫోన్లను ట్యాప్ చేశారు. బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది"అని అన్నారు.

## కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణే ఉత్తమమైంది: టీజీపీఎస్సీ ఛైర్మన్

మొదటిపేజీ తరువాయి
"మీడియాతో మాట్లాడకపోవడం కంటే మాట్లాడటమే మంచిదని భావిస్తున్నాం. అందుకే, ఇకపై 2, 3 నెలలకోసారి మీడియా సమావేశాలు నిర్వహిస్తాం. పరీక్షల విషయానికొస్తే కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణే ఉత్తమమైంది. ఈ విధానంలో పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నాపత్రం రూపొందించవచ్చు. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష నిర్వహణ చాలా క్లిష్టమైంది. పరీక్షల నిర్వహణలో అనేక సంస్కరణలు తెస్తున్నాం. టీజీపీఎస్సీ పరీక్షలన్నీ కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే దిశగా వెళ్తున్నాం. ప్రతి నెలా 2, 3 నోటిఫికేషన్లు ఇస్తాం. ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉంది. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలు ఉన్నాయి. జూన్ 2న మూడు నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. 3,800 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చింది. 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయి" అని బుర్రా వెంకటేశం తెలిపారు.

## స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు అవాస్తవం: అజయ్ జైన్

మొదటిపేజీ తరువాయి
అమరావతి: డీఎస్సీ 2025 నియామకాల్లో స్పోర్ట్స్ కోటాపై వస్తున్న ఆరోపణలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. అవన్నీ అవాస్తవాలని స్పోర్ట్స్ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ స్పష్టం చేశారు. 2024 డిసెంబర్‌లో ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని ప్రకటించిందని తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను 2-3శాతానికి పెంచామని చెప్పారు. స్పోర్ట్స్ కోటా 65 క్రీడలకు వర్తిస్తుందన్నారు.
"డీఎస్సీ 2025లో 16,347 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. 3 శాతం రిజర్వేషన్‌లో భాగంగా 431 పోస్టులు స్పోర్ట్స్ కోటాకు కేటాయించాం. ఆన్‌లైన్‌లో 3,600 మంది దరఖాస్తు చేసుకున్నారు. మెరిట్ లిస్టులో 382 మందిని స్టేట్ లెవల్ కమిటీ ఎంపిక చేసింది. మరో 39 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. స్పోర్ట్స్ సర్టిఫికెట్లు జారీ చేసేది ఫెడరేషన్లు, అసోసియేషన్లు, వర్సిటీలే. ఆ సర్టిఫికెట్లను క్రీడాశాఖ, శాప్ జారీ చేయదు. స్పోర్ట్స్ కోటా దరఖాస్తుదారుల పత్రాలను అన్ని కోణాల్లో పరిశీలించాం. హైకోర్టులో 69 కేసులు నమోదు కాగా.. 3 కేసులు కొట్టివేసింది. మొత్తం 192 ఫిర్యాదులు అందగా.. అన్ని డిస్పోజ్ చేశాం. స్పోర్ట్స్ కోటాలో ఎంపిక అంతా సక్రమంగా జరిగింది"అని అజయ్ జైన్ తెలిపారు.

## అందుకే సూట్ వేసుకుంటున్నా.. అసలు విషయం చెప్పిన సీఎం విజయ్

తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ (జవీ ఎఱయిుఎ) మొదటిసారి బహిరంగ ర్యాలీలో పాల్గొన్నారు. తిరుచ్చిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో తన పార్టీని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాకుండా ప్రజల సేవకుడిగా పని చేస్తానన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎన్నికల్లోనూ ప్రజల మద్దతు లభిస్తుందని దృఢంగా నమ్ముతున్నానని అన్నారు. ఎన్నికల్లో తన విజయాన్ని దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ విజయంతో పోలుస్తున్నారని విజయ్ పేర్కొన్నారు. కానీ తాను అంత గొప్ప నేతతో పోల్చుకోవట్లేదని.. ఎంజీఆర్, అన్నా, పెరియార్ చూపిన మార్గంలో పని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర హక్కులు, లౌకికవాదం విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదన్నారు.
డీఎంకే- అన్నాడీఎంకేపై విజయ్ విమర్శలు గుప్పించారు. ఆరు నెలలపాటు మౌనంగా ఉంటామని చెప్పినవారు.. ఆరు రోజులు కూడా మౌనంగా ఉండలేకపోయారని అసహనం వ్యక్తం చేశారు. కుటుంబ రాజకీయాల వల్లే డీఎంకే (ఐవీఖ) ఎన్నికల్లో ఓటమి చవిచూసిందన్నారు. ఇన్నేళ్లుగా వంతులవారీగా మోసం చేస్తున్న రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. అయినప్పటికీ తన ప్రభుత్వాన్ని కూలదోసి అధికారం చేపట్టాలని ఆ పార్టీల నేతలు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. తమిళనాడు రాజకీయాల్లో ఇప్పటికీ ఎప్పటికీ పోటీ డీఎంకే-టీవీకే మధ్యే ఉంటుందన్నారు.
సూట్ ఎందుకు వేసుకోలేదు..?
ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి విజయ్ బ్లాక్ అండ్ వైట్ సూట్‌లోనే అన్ని అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారు. బహిరంగ సభకు ఆయన సూట్‌లో రాకపోవడంతో మీరు సూట్ ఎందుకు వేసుకోలేదని ఓ వ్యక్తి ప్రశ్నించాడు.

## వర్షాభావంపై రైతులకు అవగాహన

మొదటిపేజీ తరువాయి
ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 30 ఏళ్లలో తొలిసారి.. 'టెర్రర్ ఫ్రీ మంత్'గా మే

మొదటిపేజీ తరువాయి
2003 మేలో 241, 2004 మేలో 195, 2005 మేలో 188, 2006లో 140గా నమోదయ్యాయి. 2007 నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చిన మరణాలు 2016 తర్వాత మళ్లీ తీవ్రమయ్యాయి. 2024 మేలో ఉగ్ర ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 2025లో 43మంది మరణించారు.
సామూహిక వివాహాల్లో ఎమ్మెల్యే పెళ్లి.. ఎడ్లబండిపై ఊరేగింపు
కాగా, ఈ ఏడాది మొదటి ఐదు మాసాల్లో ఉగ్రవాద సంబంధిత మరణాలు కేవలం 12 నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ మే నెలలో మాత్రం ఒక్క మరణం కూడా సంభవించలేదన్నారు. జమ్మూ కశ్మీర్‌లో నిరంతరాయంగా కొనసాగుతున్న ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు.. మెరుగైన నిఘా సమన్వయం కారణంగానే ఈ మార్పు సాధ్యమైందని వారు పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చేవారు కూడా తగ్గిపోవడంతో ఈ నెట్‌వర్క్ బలహీనపడుతోందన్నారు. క్షేత్రస్థాయిలో ఉగ్రవాద గ్రూపులు తమ సామర్థ్యాలను తిరిగి నిర్మించుకోకుండా భద్రతా దళాలు నిరోధిస్తున్నాయన్నారు. ఈ ముప్పును పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.

## విద్వేషాలు సృష్టించేందుకు వైకాపా కుట్ర: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యత మాది. గతేడాది యోగాంధ్ర బాగా చేశాం. ఈసారి అమరావతి కేంద్రంగా యోగా కార్యక్రమాలు చేపడతాం. రోజుకు అరగంట వ్యాయామం చేస్తే అనారోగ్యాలు రావు. అందరి జీవన ప్రమాణాలు పెరగాలనేది మా కల. పింఛన్లు ఇంటింటికే వచ్చి అందిస్తున్నాం. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఏ సమస్యకైనా ఆన్‌లైన్‌లోనే పరిష్కారం చూపుతున్నాం. పీ4 కార్యక్రమం కింద పేదలను ఆదుకుంటున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం పవన్, నేను కలిసి పని చేస్తున్నాం.
డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తే వైకాపా ఓర్వలేకపోతోంది. రాష్ట్రాభివృద్ధి చూసి.. ఆ పార్టీకి ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోంది. మత విద్వేషాలు సృష్టించేందుకు కుట్ర పన్నుతోంది. వైకాపా అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నంద్యాలలో వైఎస్ విగ్రహంపై దాడి చేసి.. మాపై నెట్టాలని చూశారు. దాడి చేసిందెవరని ఆరా తీస్తే వైకాపా వాళ్లే చేసినట్లు రుజువైంది. విగ్రహం ధ్వంసం చేశారని అబద్ధాలు చెప్పి.. సానుభూతి కోసం ప్రయత్నించారు. దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## మహారాష్ట్ర సీఎంతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ..

మొదటిపేజీ తరువాయి
ముంబయి: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి తెలుసుకున్నారు.
అంతకుముందు వివిధ దేశాల్లో డేటా సెంటర్లు నిర్వహిస్తున్న హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోందని, గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్లు పురోగతిలో ఉన్నాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అన్నివిధాల అనుకూలమైనదని మంత్రి చెప్పారు. దీంతో ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని రాబిన్ ఖుదా హామీ ఇచ్చారు.

## ఎన్నో పోరాటాల ఫలితమే విశాఖ రైల్వే జోన్:

మొదటిపేజీ తరువాయి
శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైల్వేను అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే కృషి చేసినట్లు చెప్పారు.
"రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లో నిరంతరం మాట్లాడా. ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జి మాత్రమే కాకుండా అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను రూ.12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. ఇచ్ఛాపురం అంటే మూలన ఉండేది కాదు.. ముఖ ద్వారం కాబోతోంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరపున ధన్యవాదాలు" అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## పేదలకు అత్యధిక పింఛన్లు ఇస్తున్నది కూటమి ప్రభుత్వమే



పాయకరావుపేట గ్రామీణం: దేశంలోనే అత్యధికంగా పేద లబ్ధిదారులకు పింఛన్లుస్తున్నది ఏపీలోని కూటమి ప్రభుత్వమేనని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో సోమవారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామాల్లో సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ప్రతినెలా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలు, ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నేతలు గెడ్డం బుజ్జి, కంకిపాటి వెంకటేశ్వరరావు, చించెలుపు పద్దు, యాళ్ల వరహాల బాబు, వడ్డాది వాసు, బొలిశెట్టి నాగేశ్వరావు, గూటూరు శ్రీనివాసరావు, కేరి పాల్గొన్నారు.

# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**– జండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి**

మేకార్తిదినపత్రిక జూన్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ సాధించిన ప్రగతిని అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే పండుగ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాయపకేతర బృందం పాల్గొన్నారు

# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించిన చైర్మన్ పుల్కం రాజు**

**– ప్రజా పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు.. వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

వేములవాడ, జూన్ 2, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం స్వీకరించారు. అనంతరం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. సకల జనుల ఆకాంక్షలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీదేనని కొనియాడారు. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, ప్రతి ఏటా ఎంతో వైభవంగా ఉత్సవాలు జరుపుకుంటోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యమకారులకు నిజమైన గుర్తింపు, గౌరవం దక్కాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రజాకర్షక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సస్యశ్యామలం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, స్థానిక కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమరుల త్యాగాలు బావి తరాలకు స్ఫూర్తిదాయకం

**ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సునీల్**

మే కార్తి దినపత్రిక (జూన్ 3) గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్



గన్నేరువరం మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బొడ్డు సునీల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాల భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరి దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, మాజీ ఉప సర్పంచ్ బద్దం సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపోల్ నవీన్, పాకాల పరశురాం, సతీష్ రెడ్డి, మైసంపల్లి తిరుపతి, బుర్ర తిరుపతి గౌడ్, నక్క అంజయ్య, నరేందర్ న్యాత శ్రీనివాస్, విద్యాసాగర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి జూన్ 02.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్‌లో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి మాట్లాడుతూ, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, వారి త్యాగాలను స్మరించుకుంటూ నవతెలంగాణ నిర్మాణంలో శ్రీనివాసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా మండిపోతున్న నేపథ్యంలో దాహంతో అలమటిస్తున్న ప్రయాణికులు, భక్తులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, భక్తులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. "ప్లాస్టిక్ రహిత కరీంనగర్" అనే నినాదంతో పేపర్ గ్లాసుల్లో మజ్జిగ పంపిణీ చేయడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 2,500 మందికి పైగా దాహార్తిని తీర్చగా, మజ్జిగ సేవించిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరితో పాటు సభ్యులు గట్టు శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, సామ శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, తొడుపునూరి శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, అవధూత శ్రీనివాస్, పడమటింటి శ్రీనివాస్, చెన్నాడి శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

వేములవాడ, జూన్ 2, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

బిజెపి ఆధ్వర్యంలో మొదటగా పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా జెండా ఎగరవేసుకొని తదుపరి 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 12 జాతీయ జెండాలను భీమేశ్వర రిసార్ట్స్ వద్ద బిజెపి కౌన్సిలర్స్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వందల మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను ఇప్పటివరకు స్వార్థపరుల చేతికి పగ్గాలు ఇవ్వడం జరిగింది రానున్న ఎన్నికలలో దేశం కోసం ధర్మం కోసం పాటుపడే బిజెపి నీ ఆదరించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త అంకితభావంతో తెలంగాణకు బిజెపి పగ్గాలు చేపట్టేలా ఉద్యమించాలని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ ఉద్యమంలో అంకితభావంతో నరేంద్ర మోడీ సారథ్యం సుష్మా స్వరాజ్ పోరాటం మరువలేనిది అన్నారు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కొరకు బిజెపి పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అందరికి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర ఒ౹ఎ మోర్చా కార్యదర్శి సంటి మహేష్ మల్లేశం కృష్ణస్వామి, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ వైభవ్ బాలరాజ్



బండ మల్లేశం కౌన్సిలర్స్ మైలారం శ్రీనివాస్,, నాయకులు పిన్నింటి హనుమన్లు వివేక్ రెడ్డి బిల్లా కృష్ణ బోనాల శివ మామిండ్ల లక్ష్మీరాజశీ మల్లేశం యాదవ్ దూలేబషా కట్కం శ్రీనివాస్ నామాల శేఖర్ సగ్గు రాహుల్ పోతారం సాయి లాలా శేఖర్ నేరేళ్ల సాయి, కిరణ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**గన్నేరువరం ఎస్సై జి నరేందర్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక (జూన్ 3) గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్



గన్నేరువరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై జి నరేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కోసం జరిగిన శాంతియుత ఉద్యమంలో శాంతి భద్రతలను కాపాడుతూ కీలకపాత్ర పోషించిన పోలీసు వ్యవస్థ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంభీరావుపేట బిజెపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

**– జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

మేకార్తి దినపత్రిక జూన్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్



భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం పై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ గర్వం... తెలంగాణ ఆత్మగౌరవం దశాబ్దాల మరియు ఆనాడు పార్లమెంటులో తెలంగాణ బిల్ పాస్ చేయడానికి ప్రతిపక్షరాలు శ్రీమతి శ్రీ స్వర్గీయ సుష్మా స్వరాజ్ గారు పార్లమెంటులో అందర్నీ ఒప్పించి తెలంగాణ బిల్లు పాస్ చేయించినటువంటి ఆమె గొప్పతనం వల్లే ఈరోజు తెలంగాణ ఏర్పడ్డది . మరియు సకలజనుల పోరాట ఫలితంగా సాధించిన ఈ స్వరాష్ట్రం, వీరుల త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. ప్రతి తెలంగాణ బిడ్డ హృదయంలో నిలిచిన ఈ రోజు,మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గర్వదినం అభివృద్ధి, ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం ఇంకా ఎత్తులకు ఎదగాలని ఆకాంక్షిస్తూ...తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ రాజు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ తిరుపతి నర్సింలు శ్రీనివాస్ చారి దేవా గౌడ్ మల్లేష్ గౌడ్ స్వామి నరేష్ నవీన్ శ్రీనివాస్ ఎల్లం చంద్రం యాదవ్ రాజేష్ నాయకులు పాల్గొన్నారు .

# అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం

**– గన్నేరువరం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్**

మేకార్తి దినపత్రిక (జూన్ 3) గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేశ్ గౌడ్

జూన్ 2, తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలం. ఎందరో యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వరాష్ట్రమే తెలంగాణ అని, . ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బిజెపి గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ తెలిపారు. బిజెపి గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున గన్నేరువరం మండల కేద్రం లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ జాతీయ జెండాను ఎగరవేసి మాట్లాడారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1997లోనే కాకినాడ తీర్మానంలో ఒక ఓటు – రెండు రాష్ట్రాలు అని ప్రకటించి, తెలంగాణ డిమాండ్‌కు జాతీయ స్థాయిలో పూర్తి రాజకీయ మద్దతునిచ్చిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. నాడు పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ గారు చిన్నమ్మ గా తెలంగాణ బిల్లు పాస్ కావడానికి పోషించిన పాత్రను ఈ గడ్డ ఎన్నటికీ మరవదన్నారు. నాడు బీజేపీ అండగా నిలబడకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బిల్లును ఆమోదించేదే కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కొందరి కుటుంబ స్వార్థం కోసం కాదు, అమరవీరుల ఆశయాల కోసం. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో సాగిన ఉద్యమంలో యువత, విద్యార్థులు ప్రాణాలు అర్పించారు కానీ, గత12 ఏళ్లలో ఆ ఆశయాలు ఎంతవరకు నెరవేరాయో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ నిరాశ, పేదరికం, అవినీతి వల్ల తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తోందన్నారు.జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు.



తెలంగాణను నిజమైన బంగారు తెలంగాణ గా మార్చడం, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం, యువతకు ఉపాధి కల్పించడమే బీజేపీ ధ్యేయం అని తెలిపారు.అమరవీరుల ఆశయాలు నెరవేరాలన్నా, తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య పాలన రావాలన్నా అది కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి విలాసాగరం రాంచంద్రం గాలి పల్లె శంకర్ పుల్లెల రాము, పుల్లెల జగన్, మచ్చ సాయి కృష్ణ, జిల కుమార్ యాదవ్ టేకు అనిల్, ఎలేటి శ్రీకాంత్ రెడ్డి, భూమాడి సురేందర్,తిప్పర్తి వెంకటేశం,సిరిగిరి తిరుపతి, దొగలీ జగన్, కొంకటి రవి, గూడూరి జగన్, బుర్ర సతయ్య, గంట గౌతమ్, బొమ్మకంటి శ్రీనివాస్, వేధిర చంటి పాల్గొన్నారు....

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:

**– జాతీయ జెండాను ఆవిష్కరించిన సీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్.**

మేకార్తి దినపత్రిక జూన్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి సిపి రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ.. ఎంతోమంది



త్యాగాలు, సుదీర్ఘ పోరాటం తర్వాతే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన శాంతియుత ఉద్యమంలో శాంతిభద్రతలను కాపాడుతూ కీలక పాత్ర పోషించిన పోలీసు వ్యవస్థ సేవలు ఎప్పటికీ మరువలేనని, పోలీస్ శాఖ అనేది అత్యంత క్రమశిక్షణతో కూడిన బలగమని , ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది ఆ క్రమశిక్షణను నిరంతరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మనం ధరించే యూనిఫాం, సమాజం మనపై ఉంచిన బాధ్యతకు మరియు నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఖాకీ యూనిఫాం యొక్క గౌరవాన్ని, ప్రతిష్టను కాపాడేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధి నిర్వహణ చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ , అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబాబు , ఇన్స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం నుండి మల్లారపు అరుణ్ కుమార్ బహిష్కరణ

వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లారపు అరుణ్ కుమార్ బూర్జువా పార్టీ ప్రలోభాలకు తలొగ్గి ఆర్థిక అవకాశవాదంతో వ్యవహరించడం వల్ల ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ తెలిపారు మంగళవారం సిరిసిల్ల బి వై నగర్ లోని అమృత లాల్ శుక్లా భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ అత్యవసర సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ అధ్యక్షతన జరిగింది ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా మల్లారపు వరుణ్ కుమార్ బిఆర్ఎస్ ఆర్థిక ప్రలోభాలతో పార్టీని మండలంలో లేకుండా చేయాలని నానా రకాలుగా ప్రయత్నాలు చేశాడని దానిపై పలుమార్లు సర్ది చెప్పినప్పటికీ వినిపించుకోలేదన్నారు సిపిఎం తనను ఎంపీటీసీగా సర్పంచిగా పార్టీ నాయకుడిగా అంచలంచెలుగా ఎదగటానికి దోహదం చేసిందన్నారు. ఇకమీదట మల్లారపు అరుణ్ కుమార్ కు సిపిఎం పార్టీ ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగబంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య. ఎర్రవెల్లి నాగరాజు. మల్లారపు ప్రశాంత్ అన్నల్దాస్ గణేష్ ముక్తి కాంత అశోక్ సూరం




పద్మ గురజాల శ్రీధర్, శ్రీరాముల రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు మూషం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ తేది. 02.06.2026

# చేర్యాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

మేకార్తి దినపత్రిక జూన్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

హైకోర్టు ఆదేశాల మేరకు చేర్యాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి బానోతు శ్రీరామ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.



న్యాయవ్యవస్థ తరపున ప్రజలకు నిరంతరం పారదర్శకమైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం చేర్యాల సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. అపూర్వ రెడ్డి తమ పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ పతాకానికి, న్యాయమూర్తికి ఘనంగా గౌరవ వందనం (సెల్యూట్) సమర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరెళ్ల వీరమల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ సుద్దాల రమేష్, ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మరియు అబ్కారి (ఎక్సైజ్) శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.



**చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ముస్తాల అరుణ బాల్ నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు**




**చేర్యాల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దిలీప్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.**

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.





మేకార్తి దినపత్రిక జూన్ 02 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,ఏ.ఓ పద్మ,సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్,రవీందర్,మొగిలి,రవి, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మీరుదొడ్డి .

మేకార్తి దినపత్రిక 2జూన్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం లో భాగంగా సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి టౌన్ ప్రెసిడెంట్ మద్దెల సుదర్శన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్ నాయకులు నేరండ్ల భూమాగౌడ్ రంగమైన రామకృష్ణ ఏరోళ్ల నర్సింలు అల్లిబిల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీవాణి స్కూల్ ముస్తాబాద్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మే కార్తి దినపత్రిక ముస్తాబాద్ జూన్ 02

శ్రీ వాణి స్కూల్ ముస్తాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు ప్రాణాలు అర్పించి తెలంగాణ సాధించారన్నారు వారి ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా ఇవాళ అర్పించారు ఎందరో ప్రాణాలు అర్పించి సాధించిన తెలంగాణలో బంగారు తెలంగాణకు బాటలు వేయాలన్నారు ప్రతి మనిషి కూడా తనతోపాటు అందరూ కూడా బాగుండా తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు కర్షకులు విద్యార్థులు అందరు కూడా బాగుండాలని ఈ సందర్భంగా అందరికి కూడా తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## గ్రామాల్లో పలు పూజా కార్యక్రమాలు పాల్గొన్న చేరుకు శ్రీ నివాస్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక 2జూన్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక మండలంలోని శిలజీ నగర్, పోతారం, పెద్ద చికోడ్, గ్రామాలలో జరిగే పలు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంలో:**

1. శ్రీ బీరప్ప దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ ఆయురారోగ్యాల తో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. 2. పోతారం గ్రామంలో నంది ఎల్లమ్మ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. 3. పెద్ద చీకోడ్ గ్రామంలో గౌడ సంఘం వారు నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ చతుర్ధ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నరు.

## బిఆర్ఎస్ నాయకులు కొమ్ము రాజు అత్తామామల మృతి.

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక జూన్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ మండల బిఆర్ఎస్ యువజన నాయకులు కొమ్ము రాజు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన అత్తమ్మ, మామ అయిన బోట్ల ప్రమీల బిక్షపతి దంపతులు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చిటకోడూరు గ్రామానికి వెళ్లారు. ప్రమీల బిక్షపతి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు. ఒకే కుటుంబంలో ఇద్దరు పెద్దలు ఇలా అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కొమ్ము రాజును, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. వారికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చా రు.

# సైక్లింగ్ ఆరోగ్యానికి, పర్యావరణానికి శ్రేష్టం

**- సైకిల్ తొక్కుదాం.. ఆరోగ్యంగా జీవిద్దాం**

**- జూన్ 3: ప్రపంచ సైకిల్ దినోత్సవం**






మేకార్తి దినపత్రిక ప్రతినిధి, జూన్ 2,

సైకిల్ ను సామాన్యుడి వాహనంగా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం జూన్ 3 న ప్రపంచ సైకిల్ దినోత్సవం జరుపుకుంటారు. సైకిల్ తొక్కితే ఆరోగ్యానికి, పర్యావరణానికి కలిగే లాభాలు వివరిస్తూ ప్రపంచవ్యాప్తంగా సైకిల్ దినోత్సవం చేస్తున్నారు. ఈమధ్య కాలంలో చాలామంది తమ లైఫ్ స్టైల్ ని చాలా లేజీగా మార్చేసుకుంటున్నారు. గతంలో బైకులు, కార్ల కు బదులుగా తమ అవసరాల కోసం సైకిల్ పై వెళ్లేవారు. ఇప్పుడు ఇంటి దగ్గరలో దుకాణం ఉన్నా బైక్ పైనే వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది. ఇది ఆరోగ్యానికే కాదు పర్యావరణానికి కూడా అంత మంచిది కాదు. ఈ విషయాన్ని గుర్తిస్తూ సైకిల్ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని తెరపైకి తెచ్చారు. ప్రతి సంవత్సరం జూన్ 3వ, తేదీన ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సైకిల్ దినోత్సవాన్ని తుర్కమెనిస్తాన్ దేశం ముందుకు తీసుకురాగా, సైకిల్ తో ప్రయాణం సులభమైన, చౌకైనా, పర్యావరణానికి, ఆరోగ్యానికి అనుకూలమైన ప్రయాణ సాధనంగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. 2018 లో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. ఆ సమయంలో 193 కు పైగా దేశాలు ప్రపంచ సైకిల్ దినోత్సవానికి మద్దతునిచ్చాయి. జర్మనీకి చెందిన బారన్ కార్ల్ వాన్ డ్రైస్ 1817 లో మొదటిసారి సైకిల్ ను తయారు చేశారు. దీనిని డాండీ హార్స్ లేదా లాఫ్ మా షైన్ అని పిలిచేవారు. బ్రిటిష్ వారి కాలంలో భారత్ లోకి సైకిల్ వచ్చింది. అప్పటి నుంచి ఇది రవాణా, క్రీడలు, వినోదం లాంటి వివిధ మార్గాల్లో ప్రజాదారణ పొందింది. 2024 డిసెంబర్ నాటికి సైకిళ్లను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం చైనా. చైనాలో సైకిల్ వాడకం తక్కువగానే ఉన్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం సైకిళ్లలో 60 శాతానికి పైగా ఆ దేశం తయారు చేసినవే. 58 శాతానికి పైగా జనాభాతో సైకిళ్లను ఎక్కువగా వినియోగిస్తున్న దేశంగా నెదర్లాండ్స్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ దేశం ప్రజలు సైక్లింగ్ ను తమ సంస్కృతిలో భాగంగా చూడటమే ఇందుకు కారణం. తర్వాతి స్థానాల్లో వరుసగా బెల్జియం, ఫ్రాన్స్, బ్రిటన్, ఐర్లాండ్, ఫిన్లాండ్, జర్మనీ దేశాలు ఉన్నాయి. సైకిళ్ల వాడకంతో కాలుష్యం, ట్రాఫిక్ తగ్గుతుంది. సురక్షితమైన పర్యావరణానికి తోడ్పాటు అందిస్తుంది. చౌక ధరలో ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. శారీరకంగా, ఆరోగ్యంగా ఉండేందుకు సైక్లింగ్ సహాయపడుతుంది. కాబట్టి రోజులో కనీసం కాసేపు సైక్లింగ్ చేస్తే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అనే ప్రాముఖ్యతలను ఇది తెలియజేస్తుంది.. సైక్లింగ్ చేస్తే ఆరోగ్యానికి ఎన్నో లాభాలు అందుతాయి. అందుకే జిమ్ లో కూడా సైకిల్ ని ఉంచుతారు. కార్డియోలో భాగంగా చాలామంది సైక్లింగ్ చేస్తారు. బయటకు వెళ్లి తొక్క లేనివారు ఇంట్లోనే ఈ సైక్లింగ్ ను చేయవచ్చు. ఇది రక్తప్రసరణను మెరుగుపరిచి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండెపోటు సమస్యలను దూరం చేస్తుంది. కండరాలకు బలం చేకూర్చి కండర సామర్థ్యాన్ని పెంచుతుంది. కాళ్లకు, హిప్స్ కు, తొడలకు బలాన్ని అందిస్తుంది. కీళ్ల పనితీరు మెరుగడంతో పాటు బరువు తగ్గడంలో కూడా సహాయం చేస్తుంది. శరీరంలోని కేలరీలు బర్న్ చేయడానికి సైక్లింగ్ మంచి ఎంపిక. మానసిక సామర్థ్యాన్ని పెంచుతుంది. చెడు కొవ్వుని తగ్గించడంలో సహాయం చేస్తుంది. మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జైటీ సమస్యలు దూరం అవుతాయి. ఎండార్ఫిన్స్ విడుదల చేసి మూడ్ ను మెరుగుపరుస్తుంది. నిద్ర సమస్యలు కూడా తగ్గుతాయి. మెరుగైన నిద్ర అందుతుంది. ఏ వయసు వారైనా సైక్లింగ్ ను తమ దినచర్యలో చేర్చుకోవచ్చును. మానవ శక్తితో నడిచే అతి చౌకైన పర్యావరణహితమైన మరియు ఆరోగ్యకరమైన రవాణా సాధనం సైకిల్. ఇది కేవలం ప్రయాణానికి మాత్రమే కాకుండా శరీర దృఢత్వానికి, కాలుష్య నియంత్రణకు ఎంతో మేలు చేస్తుంది. సైక్లింగ్ ఒక అద్భుతమైన ఏరోబిక్ వ్యాయామం. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. కండరాలను ధృఢపరుస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు బరువు తగ్గడానికి ముఖ్యంగా కొవ్వు కరిగించడానికి చాలా బాగా పనిచేస్తుంది. ఇది ఎలాంటి కాలుష్యం సృష్టించదు. వాతావరణంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సైకిల్ పాత్ర ఎంతో కీలకం. దీనికి ఇంధనం (పెట్రోల్, డీజిల్)అవసరంలేదు. దీనికి నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. ఆర్థిక భారం తక్కువ. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న నగరాల్లో సైకిల్ ప్రయాణం చాలా సులభం మరియు సమయాన్ని ఆదా చేస్తుంది. ఎన్నికైన సందుల్లో కూడా సులభంగా వెళ్లవచ్చు. ఉదయాన్నే సైకిల్ తొక్కడం వల్ల ఒత్తిడి ఆందోళన తగ్గి మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఉపయోగించే ప్రదేశాన్ని బట్టి సైకిల్స్ లో వివిధ రకాలు అందుబాటులో ఉన్నాయి. రోడ్ బైక్స్ సున్నితమైన రోడ్లపై వేగంగా ప్రయాణించడానికి అనుకూలంగా ఉంటాయి. మౌంటెన్ బైక్స్ గుంతలు, మట్టి రోడ్డు మరియు కొండ ప్రాంతాల్లో ప్రయాణించడానికి (ఆఫ్ లోడింగ్ )ప్రత్యేక టైర్లు, సస్పెన్షన్ తో ఉంటాయి. హైబ్రిడ్ బైక్స్ ఇవి మౌంటెన్ మరియు రోడ్ బైక్స్ ల కలయిక . సాధారణ ప్రయాణాలకు మరియు లాంగ్ రైడ్స్ కు అనుకూలం. ఎలక్ట్రిక్ బైక్స్ బ్యాటరీ సహాయంతో పనిచేస్తాయి. ఎక్కువ దూరం ప్రయాణించేటప్పుడు ఫెడరల్ తొక్కే శ్రమను తగ్గిస్తాయి. సైకిల్ ను సామాన్యుడి వాహనంగా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం జూన్ 3 న ప్రపంచ సైకిల్ దినోత్సవం జరుపుకుంటారు. మీరు ఫిట్ నెస్ కోసం, పర్యావరణం కోసం మీ లైఫ్ స్టైల్ లో సైకిల్ ని చేర్చుకోవాలనుకుంటే మంచిదే. అయితే మీరు దీనిని వాడే ముందు వైద్యుల సలహాలు తీసుకోండి. మీ ఆరోగ్యం, జీవనశైలిని బట్టి వారు మీరు సైకిల్ ని వాడవచ్చు లేదో చెప్తారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు అనుకునేవారు సైకిల్ ని ప్రశాంతంగా వాడుకోవచ్చు. సైక్లింగ్ ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో శ్రేష్టం. కాబట్టి సైకిల్ తొక్కుదాం.. ఆరోగ్యంగా జీవిద్దాం.

విక్కుర్తి లక్ష్మీ నారాయణ
ప్రధానోపాధ్యాయుడు

# గన్నేరువరంలో ముగ్గురు కానిస్టేబుల్ లకు ప్రతిష్టాత్మక సేవ పథకం

మేకార్తి దినపత్రిక (జూన్ 3 )గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్

గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుళు ్లగా విధులు నిర్వహిస్తున్న ఈర్ల తిరుపతి,సముద్రాల రామచంద్రంలు ప్రతిష్టాత్మక సేవా పథకం అందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరియు విధి నిర్వహణలో వారు కనబరిచిన అద్భుతమైన ప్రతిభకు, నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం చేతుల మీదుగా వీరు అత్యంత వైభవంగా ఈ సేవా పథకాలను అందుకున్నారు. గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న ఈర్ల తిరుపతి, సముద్రాల రామచంద్రంలు తమ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణలో మరియు కేసుల దర్యాప్తులో వీరు చాటిన చొరవను ఉన్నతాధికారులు గుర్తించారు. మంత్రి, సిపిల చేతుల మీదుగా పురస్కార ప్రదానం కరీంనగర్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి ,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం చేతుల మీదుగా ఈర్ల తిరుపతి, రామచంద్రంలకు సేవా పథకాలను అందజేసి, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో కమిషనరేట్ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన ఈ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు సేవా పథకం దక్కడం పట్ల గన్నేరువరం సబ్ ఇన్స్పెక్టర్ మరియు తోటి పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తామని పురస్కార



గ్రహీతలు తిరుపతి, రామచంద్రం ఈ సందర్భంగా పేర్కొన్నారు.





**సోమిడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయంలో డాక్టర్ కర్రోల్ల అనిత జాతీయ జెండా ఆవిష్కరించారు.**

# అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన కళాకారులు

వేములవాడ, జూన్ 2, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కళాకారులు అందరు కలిసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం తెలంగాణ (ఖఖీ)ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి గాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ మలిదశ రాష్ట్ర సాధనలో కళాకారుల ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు ముందుగా కళాకారులు ఉద్యమ గీతాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల నాయకులు బొజ్జ కనకయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల్ గౌడ్ ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్ తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు మాదాడి గజానంద రావు, వికుర్తి లక్ష్మీనారాయణ, పొత్తూరి తినిల్ కుమార్ ×ఖీఖ ఉద్యమ నాయకురాలు రాజేశ్వరి, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వరాల దేవయ్య, తిరుపతి, పంజాల వెంకటేశ్వర్లు ఉద్యమ కళాకారుల సీనియర్ నాయకులు గాజర్ల బుగ్గయ్య, పూదూరి సంజీవ్ జెదిగే రవి, సిరిసిల్ల రమేష్, బాలు, కళాకారుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మనవాడ లక్ష్మీనారాయణ, హన్మకొండ జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు నాగుల సుధాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆడేపు చందు బోయినపల్లి మండల అధ్యక్షులు ముగిలోజీ లక్ష్మీరాజ్యం ప్రధాన కార్యదర్శి వెల్ల వెంకట నరసింహులు చాదర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజ్యం తదితర కళాకారులు పాల్గొన్నారు


# అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన కళాకారులు

వేములవాడ, జూన్ 2, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కళాకారులు అందరు కలిసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం తెలంగాణ (ఖఖీ)ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి గాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ మలిదశ రాష్ట్ర సాధనలో కళాకారుల ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు ముందుగా కళాకారులు ఉద్యమ గీతాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల నాయకులు బొజ్జ కనకయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల్ గౌడ్ ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్ తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు మాదాడి గజానంద రావు, వికుర్తి లక్ష్మీనారాయణ, పొత్తూరి తినిల్ కుమార్ ×ఖీఖ ఉద్యమ నాయకురాలు రాజేశ్వరి, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వరాల దేవయ్య, తిరుపతి, పంజాల వెంకటేశ్వర్లు ఉద్యమ కళాకారుల సీనియర్ నాయకులు గాజర్ల బుగ్గయ్య, పూదూరి సంజీవ్ జెదిగే రవి, సిరిసిల్ల రమేష్, బాలు, కళాకారుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మనవాడ





లక్ష్మీనారాయణ, హన్మకొండ జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు నాగుల సుధాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆడేపు చందు బోయినపల్లి మండల అధ్యక్షులు ముగిలోజీ లక్ష్మీరాజ్యం ప్రధాన కార్యదర్శి వెల్ల వెంకట నరసింహులు చాదర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజ్యం తదితర కళాకారులు పాల్గొన్నారు


# బీసీ-ఏ అమలు చేయాలి..

**- ముదిరాజ్‌లకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి**

**- జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి. విఠల్ ముదిరాజ్ డిమాండ్**

మే కార్తి దినపత్రిక

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ-ఏ జీఓ ఎంఎస్ నెం.15ను అమలులోకి తీసుకురావాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో ముదిరాజ్ జాతికి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి. విఠల్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు తూర్పు రాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన, క్రీడల శాఖ మంత్రి వాకటి శ్రీహరిని కలిసి పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, ప్రస్తుతం



ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్‌లో ముదిరాజ్ జాతిని బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చుతామని హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.బీసీ-ఏ అమలు ద్వారా ముదిరాజ్ యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని డాక్టర్ విఠల్ ముదిరాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ జాతి నాయకులకు నామినేటెడ్ పదవులు కేటాయించి యువతను ప్రజాపాలనలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు.పీఏసీఎస్ చైర్మన్‌ల నియామకాల విషయంలో కూడా ముదిరాజ్ నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని, కనీసం ప్రతి నియోజకవర్గంలో రెండు సహకార సంఘాల చైర్మన్ పదవులను ముదిరాజ్ నాయకులకు కేటాయించాలని కోరారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు ఇప్పటికీ తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రెండున్నరేళ్ల క్రితం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం బాధాకరమని పేర్కొంటూ, పరిస్థితుల్లో మార్పు రాకపోతే ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ముదిరాజ్ జాతికి రావాల్సిన రాజకీయ, పార్టీ పదవులను అర్హులైన నాయకులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# అచ్చంపేట ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి.. గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహం

**- నాలుగు నెలల జీతం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

మే కార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల బతుకులు మారడం లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా నిలిచిపోయిన కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని నేరుగా వారి ఖాతాలోనే వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా వారి సమస్యలను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ధర్నాలు కార్మికులు ప్రధానంగా ఐదు డిమాండ్లు వ్యక్తం చేస్తున్నారు. 1. గ్రీన్ బడ్జెట్ ద్వారా నేరుగా కార్మికుల అకౌంట్ లోకి ప్రతి నెల జీతాలు వేయాలి 2. కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న మొదటి పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి 3. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి 4. విధి నిర్వహణలో కార్మికులు



మరణిస్తే 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్గాల యూనియన్ మండల అధ్యక్షులు బాలస్వామి, ఏమయ్యా ముఖ్య నాయకులు విష్ణు, నాసరయ్య, మల్లేష్, సరిత, పద్మ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# చందుర్తి తహాశీల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మేకార్తి దినపత్రిక, జూన్ 02 చందుర్తి మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ భూపతి జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం సాదించడం లో ఎంతో మంది అగ్నికి ఆహుతు లయ్యారని అట్టి అమరవీరుల త్యాగాల వల్లే ఇట్టి మన తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డదని గుర్తు చేసారు . ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ శ్రీలత, ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్ , సీనియర్ సహాయకులు వెంకట కృష్ణ రెడ్డి మరియు జి పి శీ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# వృద్ధురాలి పై యువకుడు దాడి

**- వివరాలు సేకరిస్తున్న సిఐ వెంకటేష్ ఎస్సై శ్రీకాంత్**



మేకార్తి దినపత్రిక జూన్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని బీసీ కాలనీడబుల్ బెడ్ రూమ్ కాలనీలో వృద్ధురాలపై ఓ యువకుడు దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాలకు వెళితే బిసి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బల్క్ నెంబర్ 8 లో రూమ్ నంబర్ 12 గల సాహెబ్ గారి పుష్పలత ( 60) భర్త నాంపల్లి గౌడ్ వృద్ధురాలుపై మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఓ యువకుడు దాడి చెయ్యగా ఆ వృద్ధురాలికి తల కు తీవ్ర గాయాలతో ప్రాణఆపాయ స్థితిలో కింద పడిపోయి ఉండగా వృద్ధురాలు కొడుకు వచ్చి చూడగా తల్లి రక్తపు మడుగులో కిందపడి ఉండడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించిగా పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలిని సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడ్ని అదుపులోకి తీసుకొని సీఐ వెంకటేష్ ఎస్సై శ్రీకాంత్. పోలీసు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో**

మే కార్తి దినపత్రిక (జూన్ 3) గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్:



గన్నేరువరం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గంప వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జై తెలంగాణ జై కేసీఆర్ జై రసమయి బాలకిషన్ నినాదాలు చేసి కెసిఆర్ గొప్పతనాన్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుల్లెల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ న్యాత సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్, బొడ్డు బాలయ్య, గొల్లపెల్లి రవి,బూర శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్, ఈదయ్య, బోయిని పోశెట్టి,సమ్మెట అనిల్, చిట్యూరు కొమురయ్య,వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com